క్లుప్తంగా

చందోలులో హరిద్ర శృంగార్చన



పిట్టలవానిపాలెం: చందోలు గ్రామంలోని శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయంలో శుక్రవారం హరిద్ర శృంగార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి మాట్లాడుతూ బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలోని బగళాముఖి అమ్మవారి ఆలయంలో ప్రతి శుక్రవారం వివాహం కాని మగపిల్లలకు శీఘ్రంగా పెళ్లి జరిగేందుకు ప్రత్యేకంగా పసుపు కొమ్ములతో హరిద్ర శృంగార్చన నిర్వహిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెండువేల మందికి అన్న సంతర్పణ

పిట్టువారిపాలెం(పిట్టలవానిపాలెం): శ్రీరామ నవమి ఉత్సవాల ముగింపు సందర్భంగా పిట్టువారిపాలెంలో శుక్రవారం అన్న సంతర్పణ వైభవంగా నిర్వహించారు. 2 వేల మందికి అన్నదానం చేశారు. తౌలుత రామాలయంలో సీతారాముల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు యేత్ర అశ్విని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

భట్టిప్రోలు: భట్టిప్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్ కో సీఐ ఏడుకొండలు శుక్రవారం తెలిపారు. విద్యుత్ లైన్ల, మరమ్మతుల దృష్ట్యా కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్టు వెల్లడించారు. ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ఇంటూరు(వేమూరు) ఆరోగ్యంపై ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి చెప్పారు. అమర్తలూరు మండలంలోని ఇంటూరు గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యులు రోగులకు పరీక్షలు చేశారు. అవసరమైన మందులు అందించారు. కార్యక్రమంలో వైద్యులు కనపర్తి ప్రదీప్, అడ్వేకేట్ గుమ్మడి రవి రాజు, బోర్రు రవీంద్ర, సమాచార హక్కు చట్టం సంఘం మండల ప్రధాన కార్యదర్శి కనపర్తి ఇశ్రాయేలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



కర్లపాలెం: వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎస్‌ఐ ఎం.శివయ్య తెలిపారు. కర్లపాలెం సెంటర్‌లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎస్‌ఐ ఎం.శివయ్య ప్రారంభించారు. ప్రయాణికులకు ఆయన తాగునీరు అందించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు పి.నాగభూషిరెడ్డి, ఆటో డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పిట్టలవానిపాలెం: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చందోలు ఎస్‌ఐ రాజశేఖర్ కథనం ప్రకారం.. పిట్టలవానిపాలెం మండలం అల్లూరు శివారు యాదవపాలెం గ్రామానికి చెందిన ఆరాధ్యుల విజయలక్ష్మి (65) గురువారం మధ్యాహ్నం తన మనమడు పూర్ణ నాగశ్రీహర్షతో కలిసి కంటి వైద్యం నిమిత్తం బాపట్లకు స్కూటీపై వెళ్తుండగా అలకాపురం సమీపంలో ఖాజీపాలెం వైపు నుంచి అల్లూరు వైపు వెళ్తున్న ఆటో ఢీకొట్టింది. దీంతో కింద పడిన విజయలక్ష్మి మీదుగా వెనుకనే వస్తున్న ట్రాక్టర్ వెళ్ళడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. వైద్యశాలకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందింది. మృతురాలి మనవడికి తీవ్ర గాయాలయ్యాయి. చందోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మోటారు చోరీపై ఫిర్యాదు

బాపట్లటౌన్: పట్టణంలోని బెస్తవారిపాలెంకు చెందిన కొలకలేటి రమేష్ అదే ప్రాంతంలో కొత్త గృహం నిర్మించుకుంటున్నారు. ఇంటిని తడుపుకునేందుకు ఏర్పాటుచేసిన నీళ్ళ మోటార్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారంటూ శుక్రవారం ఫిర్యాదుచేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్‌ఐ షేక్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరికి గాయాలు

వినుకొండ (నూజెండ్ల): రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన శివాపురం వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరుకు చెందిన పసుమర్తి గాంధీ, పద్మ, ఏడుకొండలు కారులో శ్రీశైలం వెళ్తుండగా మార్గమధ్యంలో లారీ టైరు పంచర్ కావటంతో అదుపు తప్పి కారును ఢీకొట్టింది ఏడుకొండలు, గాంధీలకు గాయాలయ్యాయి.

జన హృదయ విజేత జగన్

- ప్రజల ఆలోచనల్లో నుంచే 'జగనన్నే మా భవిష్యత్..'
- రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు
- అట్టహాసంగా 'మా నమ్మకం నువ్వే జగన్' ప్రారంభం



13వ వార్డులో లబ్ధిదారుని ఫోన్‌పై 'జగనన్నే మా భవిష్యత్' స్టిక్కర్‌ను అతికించిన రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

రేపల్లె రూరల్/నగరం/భట్టిప్రోలు/కొల్లూరు/వేమూరు: ప్రజల ఆకాంక్షలు, ఆలోచనల్లో నుంచి ఆవిర్భవించిన కార్యక్రమమే 'జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్' అని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణారావు చెప్పారు. రేపల్లె పట్టణంలోని 13వ వార్డుతోపాటు రావిఅనంతవరం గ్రామంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మోపిదేవి అట్టహాసంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.60 కోట్ల గృహాలను, ఐదుకోట్ల మంది తెలుగు ప్రజలను స్వయంగా కలుసుకునే బృహత్తర కార్యక్రమం ఇదని పేర్కొన్నారు. ప్రజల మనస్సులో నుంచి రూపుదిద్దుకున్నదే జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమమని చెప్పారు. కార్యక్రమం ద్వారా పార్టీనాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించటంతో పాటు చంద్రబాబు రాష్ట్రానికి చేసిన మోసాన్ని తెలియజెబుతారన్నారు. ప్రతి ఇంటిపై, ఇంటి యజమాని ఫోన్‌పై వారి అనుమతితో స్టిక్కర్‌లను అంటించటంతోపాటు పథకాలు అందుతున్న తీరు, భవిష్యత్‌లో అమలు చేసే విధానంపై వారి అభిప్రాయాలు తీసుకుంటారని వివరించారు. తొలి రోజు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. జన హృదయ విజేత జగన్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో లబ్ధిదారులతో మాట్లాడి వారి గృహాలపై స్వయంగా మోపిదేవి స్టిక్కర్‌లు అతికించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొమ్మూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

- నగరం మండలం ఉల్లిపాలెం గ్రామంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ డాక్టర్ రాజా, గ్రామ సర్పంచ్ భాగ్యరాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు పాల్గొన్నారు.
- భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు, వెల్లటూరు, అక్కివారిపాలెంలో జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తనయుడు, మండల సమన్వయ కమిటీ సభ్యులు మేరుగ చందన్ నాగ్ ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో భట్టిప్రోలు జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాస రావు(చినబుజ్జి), వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్య శాస్త్రి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, వైఎస్సార్ సీపీ మండల కార్యదర్శి వేల్పూరి బాలసుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు దారా చెన్నయ్య, పెరికల శ్యామ్, కుక్కల వెంకట్రామయ్య, అబ్దుల్ కరీమ్, కుక్కల యుగంధర్, కొలుసు శివన్నారాయణ, మేరుగ కోటేశ్వరరావు, గురిందపల్లి సునీల్, చౌటూరి రవీంద్ర, నున్నం ఆనంద్, మోపిదేవి కృష్ణారావు, కృష్ణ, బుజ్జి, శంకర్, బుస్సా రాజారత్నం, నీలా రమేష్, కొనకాల శ్రీనివాసరావు దాసరి ఏసుపాదం, బుస్సా శరత్, బేతాళ సురేష్ పాల్గొన్నారు.
- భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లిలోనూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ప్రారంభమైంది. వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్య శాస్త్రి, వైఎస్సార్ సీపీ మండల కార్యదర్శి వేల్పూరి బాలసుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు చేబ్రోలు నాగార్జున, దాసరి ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.
- కొల్లూరులోని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో 'జగనన్నే మా భవిష్యత్తు..' కార్యక్రమ పోస్టర్లను వైఎస్సార్ సీపీ యువజన విభాగం బాపట్ల జిల్లా అధ్యక్షులు మేరుగ చందన్‌నాగ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు సూర్యదేవర రామకృష్ణ, బొలిశెట్టి ప్రభాకరరావు, అయిల సుబ్బారావు, కోగంటి లవకుమార్, దున్నా మేరీసుబాబు, కమ్మెల సాంబయ్య, బుజ్జి, అళ్లమూడి మధు, దాది సుబ్బారావు, చిలకా ప్రకాశం, ఉప్పు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లతో నాయకులు

- వేమూరు మండలం వలివేరు పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జెడ్పీటీసీ సౌజన్య మాట్లాడుతూ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు శ్రేణులంతా సమష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు గాదె శివరామ కృష్ణ రెడ్డి, గ్రామ సర్పంచ్ పంది పాటి ఏసు, మండల కన్వీనర్ అన్నవరపు వీరా రెడ్డి, ఎంపీటీసీ అమర్తలూరు ప్రవీణ్, మాజీ సర్పంచ్ పంది పాటి వెంకయ్య మాజీ ఉప సర్పంచ్ సాంబిరెడ్డి పాల్గొన్నారు.
- వైఎస్సార్ సీపీ వేమూరు మండల అధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభమైంది. నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల గృహాలపై కార్యక్రమ స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో నాయకులు కోగంటి లవకుమార్, గుమ్మడి దానియేలు, శ్రీ కాంత్ పాల్గొన్నారు.

అమర్తలూరులో..

- అమర్తలూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరుగ కిరణ్ నాగ్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొట్టు మోషే, ఎంపీపీ రాపర్ల నరేంద్ర, కొల్లపూడి అశోక్, బర్మా ప్రవీణ్, పోతర్లంక సురేష్, కట్టుపల్లి రాంబాబు, మండే కోటేశ్వరరావు, రిటైర్డ్ జడ్జి మోపర్తి ప్రసాద్, మాజీ సర్పంచ్ గేరా ప్రతాప్, మోపర్రు గ్రామ సర్పంచ్ జి.శ్రీనివాసరరావు, మండల ఉపాధ్యక్షులు కూచిపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమ సర్కారుకు అండగా నిలుద్దాం

కర్లపాలెం/బాపట్ల/నిజాంపట్నం: సంక్షేమ సర్కారుకు అండగా నిలుద్దామని వైఎస్సార్ సీపీ నాయకులు పిలుపునిచ్చారు. గ్రామ సచివాలయ కర్లపాలెం మండల కన్వీనర్ సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. నాయకులు నర్రావారిపాలెం, పెదపులుగు వారిపాలెం గ్రామాలలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పందరబోయిన సుబ్బారావు, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అట్ల నాగేశ్వరరెడ్డి, సొసైటీ చైర్మన్ మరకా పెద వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు దబ్బకూటి ఏడుకొండలు, అక్కల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు తాంద్ర సాంబశివరావు, పులుగు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

- బాపట్ల మండలంలోని ఈతేరు, పూండ్ల గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈతేరులో గ్రామ కన్వీనర్ అంకినీడు ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఎంపీటీసీ మల్లెల రమేష్, గ్రామ సర్పంచ్ దమ్ము మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.
- నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామంలో సచివాలయం-1 పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ శాంతి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ముక్తేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మేక రాజేష్ ఖన్నా, నాయకులు మదన్, బలరాం , రైతు బాబు, చల్ల మోహన్, పరమేశ్వరరావు పాల్గొన్నారు.



రావిలనంతవరంలో లబ్ధిదారుని గృహంపై స్టిక్కర్ అతికిస్తున్న మోపిదేవి వెంకట రమణారావు



భట్టిప్రోలులో పాల్గొన్న మేరుగ చందన్ నాగ్ పక్కన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు



భట్టిప్రోలు మండలం అద్దేపల్లిలో..



వేమూరులో..



వేమూరు మండలం వలివేరులో అవగాహన సదస్సు



అమర్తలూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న మేరుగ కిరణ్ నాగ్



పెదపులుగువారిపాలెంలో మహిళకు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఈతేరులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



కొల్లూరులో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న చందన్‌నాగ్ తదితరులు

జయ యేసు.. శుభ క్రీస్తు

భక్తిశ్రద్ధలతో శుభ శుక్రవారం



కొల్లూరు లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న మహిళా భక్తులు



భట్టిప్రోలులో శిలువ యాత్ర



భట్టిప్రోలు లూథరన్ ఆలయంలో క్రీస్తు సందేశం ఇస్తున్న ఫాదర్

బాపట్ల/భట్టిప్రోలు/కర్లపాలెం/కొల్లూరు/పిట్టలవానిపాలెం: బాపట్ల, వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడేను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శుభ క్రీస్తు, జయ యేసు అంటూ లోక రక్షకుని కీర్తించారు. బాపట్ల సి.బి.జెడ్ చర్చిలో శుభ శుక్రవారం ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు గీతాలాపనలు చేశారు. శిలువపై యేసు పలికిన ఏడు మాటలను దైవ సేవకులు వివరించారు. కార్యక్రమంలో రెవరెండ్ ఎస్.జాన్ విల్సన్, రెవరెండ్ డి.ఎం.రాహుల్‌దేవ్, టి.ప్రేమ్‌చంద్, సెక్రటరీ, యు.ఎస్.హెర్బట్ ట్రెజరర్, జె.క్రిష్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

- బాపట్ల విద్య నగర్ రక్షణ సైన్యం ప్రార్థన మందిరంలో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు జరిగాయి. మేజర్ డి.యోబు, సంఘ నాయకుల ఆధ్వర్యంలో బైబిల్ పఠనం నిర్వహించారు. క్రైస్తవ గీతాలాపనతో క్రీస్తును కొలిచారు. మేజర్ డి.యోబు, మేజర్ డి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.
- భట్టిప్రోలు క్రీస్తు రక్షకుని దేవాలయంలో విచారణ గురువు మాన్యశ్రీ రవికుమార్ రెడ్డి, సహాయక గురువులు జయరాజు, మార్టిన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. భట్టిప్రోలులో విచారణ గురువు రవికుమార్‌రెడ్డి శిలువ మోసి యాత్రను ప్రారంభించారు. భట్టిప్రోలులోని సార్వత్రిక లూథరన్ సంఘం-క్రీస్తు లూథరన్ ఆలయంలో గురు మండల అధ్యక్షులు రెవరెండ్ దాసరి రవీంద్ర వర్మ దైవ సందేశాన్ని అందించారు.
- కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో క్రైస్తవ యువకులు శిలువ యాత్ర నిర్వహించారు. పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు.
- కొల్లూరు లూథరన్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.
- పిట్టలవానిపాలెం మండలంలోని పలు గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

నేడు బాపట్లకు వందే భారత్ రైలు



బాపట్లకు చేరుకోనున్న వందేభారత్ రైలు

బాపట్లటౌన్: వందే భారత్ రైలు శనివారం సాయంత్రం 4.50 గంటలకు బాపట్ల రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుందని బాపట్ల రైల్వే సూపరింటెండెంట్ కజోడ్ మల్ మీనా, స్టేషన్ మాస్టర్ పాండే తెలిపారు. శుక్రవారం 'సాక్షి'తో వారు మాట్లాడారు. శనివారం ఉదయం 11.30 గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా రైలు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అక్కడి నుంచి నల్గొండ, మిరియాలగూడా, పిడుగురాళ్ళ, గుంటూరు, తెనాలి మీదుగా సాయంత్రం 4.50 గంటలకు బాపట్ల చేరుకుంటుందని పేర్కొన్నారు. 4.50 గంటల నుంచి 4.55 గంటల వరకు బాపట్ల రైల్వేస్టేషన్‌లో రైలు నిలుస్తుందని వివరించారు. కొత్తగా ప్రారంభమైన రైలుకు స్వాగతం పలికేందుకు బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎంపీ నందిగం సురేష్‌ను ఆహ్వానించామని పేర్కొన్నారు. వందేభారత్ రైలు వద్ద ప్రయాణికులు, సందర్శకులు ఫొటోలు, సెల్ఫీలు, వీడియోలు తీసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. కళాశాలల విద్యార్థులు రైలులో ఎక్కి ప్రయాణించేందుకు అవకాశం ఉందని వివరించారు.

పచ్చిరొట్ట పైర్లతో భూమి సారవంతం



రైతులకు పచ్చిరొట్ట విత్తనాల కిట్‌ను అందజేస్తున్న దృశ్యం

సమ్మెటవారిపాలెం(కర్లపాలెం): పచ్చిరొట్ట పైర్ల సాగుతో భూములు సారవంతమవుతాయని ప్రకృతి వ్యవసాయం కర్లపాలెం మండల యూనిట్ ఇన్‌చార్జ్ గంజి శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం సమ్మెటవారిపాలెంలో ప్రకృతి సేద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో 15 మంది రైతులకు ఒక్కొక్కరికీ పది కేజీల చొప్పున పచ్చిరొట్ట పైర్ల విత్తనాల కిట్లను ఉచితంగా అందజేశారు. గంజి శ్రీకాంత్ మాట్లాడుతూ రబీ సాగులో పంటలు పూర్తయిన తరువాత ఖాళీగా ఉండే వ్యవసాయ భూములలో పలు రకాలైన పచ్చిరొట్ట పైర్లను సాగు చేయాలని చెప్పారు. దీనివల్ల భూసారం పెరుగుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసీఆర్పీ పిట్టు వెంకటరెడ్డి, రైతులు మనోహర్, ఏడుకొండలరెడ్డి పాల్గొన్నారు.

ఆటోను ఢీకొట్టిన లారీ



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ విజయభాస్కర్

రొంపిచర్ల: రోడ్డు దాటుతున్న ఆటోని వేగంగా వెళ్తున్న లారీ ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన నార్కెట్‌పల్లిలో అద్దంకి రహదారిపై రొంపిచర్ల చెక్‌పోస్ట్ వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొనకంచి వారిపాలెం గ్రామానికి చెందిన మందపాటి ఏసోబు (23) నరసరావుపేట నుంచి కొనకంచివారిపాలెంకు ఆటోలో వెళ్తున్నాడు. అయితే స్థానిక చెక్‌పోస్టు వద్ద గల హైవే రోడ్డును క్రాస్ చేస్తుండగా హైదరాబాద్ నుంచి ఒంగోలు వైపునకు దానిమ్మకాయల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ ఏసోబు అక్కడికక్కడే మృతి చెందాడు. లారీలోని దానిమ్మకాయలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఘటన జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సురేష్ బాబు తెలిపారు.

ఘటనా స్థలాన్ని సందర్శించిన డీఎస్పీ...

ప్రమాదం జరిగిన స్థలాన్ని శుక్రవారం డీఎస్పీ కె.విజయభాస్కర్ సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో హైవే రోడ్డు పరిధిలో గల అన్నవరప్పాడు, సుబ్బయ్యపాలెం జంక్షన్, సంతగుడిపాడు, మర్రిచెట్టుపాలెం, విప్పర్ల గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల్లో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పరిశీలించి సూచనలు చేశారు.

పెనుమూడమ్మ తిరునాళ్ల



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు తదితరులు

రేపల్లె: పెనుమూడి గ్రామదేవత పెనుమూడమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి వేకువజామునే సుప్రభాత సేవలతో అభిషేక మహోత్సవాలు నిర్వహించి పట్టువస్త్రాలు, పువ్వులతో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అమ్మవారికి సారె, సద్ది నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, సర్పంచ్ దారం విజయ్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన న్యాయవాదులు

వినుకొండ టౌన్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎ.తౌషిద్ హుస్సేన్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాలలోని వార్డులను పరిశీలించి, ప్రసూతి వార్డులోనున్న బాలింతల క్షేమ సమాచారాన్ని, రోగులకు అందిస్తున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట వైద్యులు శ్రీనివాసరెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి కొత్త హనుమంతరావు, కోశాధికారి కాకాని నాగేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు ఎంఎస్ ప్రసాద్, నీలం శేఖర్ బాబు, ఎలీషా, అశోక్‌బాబు, సురేష్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.